తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

పేజీలు : 08

ఆదివారం

21 జూలై 2024






స్వాధీనం చేసుకున్న నకిలీ నోట్లు చూపుతున్న ఎస్పీ

## తాండూరులో నకిలీ నోట్ల ముఠా

# గుట్టు రట్టు

- 7.95 లక్షల 500 నోట్లు స్వాధీనం
- నలుగురు నిందితుల అరెస్టు రిమాండ్
- వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి

వార్త మెయిన్‌లో..

గుట్టు చప్పుడు కాకుండా నకిలీ నోట్లు తయారుచేసి మార్కెట్లో చలామణి చేస్తున్న నకిలీ నోట్ల తయారీ ముఠా గుట్టు రట్టు చేసి నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు వికారాబాద్ ఎస్పీ నారాయణరెడ్డి విలేకరులకు తెలియజేశారు. ఎందుకు సంబంధించి మండికి చంద్రయ్య(51) ఇచ్చాపురం జగదీష్(42) బొడుగంటి వీర వెంకట నారాయణ(27) ప్రగల్ల పాటి శివకుమార్(43) నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్పీ నారాయణరెడ్డి తెలియజేశారు.

వికారాబాద్ జిల్లా బ్యూరో జులై 20 (జనంసాక్షి)



- కలెక్టర్ గౌతమ్
- మేడ్చల్‌లో ప్రజాపాలన సేవ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ
- అమ్మ ఆదర్శ పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి
- మేడ్చల్ జిల్లా పరిషత్ పాఠశాలను కలెక్టర్ సందర్శన

## గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలకు అర్హులైన

# ప్రతి కుటుంబానికి అందించాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 20 (జనంసాక్షి) :** ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ జ్యోతి, మహాలక్ష్మి పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం మేడ్చల్ జిల్లాలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన, ప్రజాపాలన కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. నమోదైన దరఖాస్తులను పరిశీలించి, ప్రజా పాలనలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని సంబంధిత అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజా పాలల్లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో డేటా విభాగంలో ఎప్పుడు కప్పుడు ఎంట్రీ చేయాలన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అందించిన గృహజ్యోతి, మహాలక్ష్మి (గ్యాస్) పథకం విజయవంతంగా కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకునే ప్రక్రియలో పొరపాట్లను సరి చేసుకునేందుకు ఈ ప్రజాపాలన సేవా కేంద్రం ఉపయోగపడుతుందన్నారు.

**పాఠశాల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్**

మేడ్చల్‌లోని జిల్లా పరిషత్ పాఠశాల (బాలికల) సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కింద చేపడుతున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులను వేగవంతంగా పూర్తి చేయాలనిసంబంధిత అధికారులను ఆదేశించారు. పేరెంట్స్,ఉపాధ్యాయుల సమావేశంలో కలెక్టర్ పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించారు. నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ మీ పిల్లలకు అందినవా అనిఅడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్నం భోజనం నాణ్యతతో పిల్లలకు అందిస్తున్నారా అని, విద్యార్థుల తల్లిదండ్రులను అడిగారు. విద్యార్థుల తల్లిదండ్రు లను ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సిఈఓ దిలీప్ కుమార్, మేడ్చల్ ఎమ్మార్వో శైలజ, జిల్లా విద్యాధికారి ఐ.విజయ కుమారి, ఎంపీడీవో వసంత లక్ష్మి పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆటోలోనే చెత్తను వేయాలి

## కమీషనర్ బి. శరత్ చంద్ర

**రాజేంద్రనగర్,జూలై 20(జనంసాక్షి) :** కార్పొరేషన్‌లో ఇంటింటికి వచ్చే స్వచ్ఛ ఆటోలోనే చెత్తను అందించి సమాజాభివృద్ధికి సహాయకారిగా నిలవాలని కార్పొరేషన్ ప్రజలకు కమిషనర్ బి శరత్ చంద్ర తెలిపారు. శనివారం డివిజన్ నెంబర్ 17లోని ప్రశాంత్ నగర్, 18 డివిజన్‌లో మాచనపల్లి ఎంక్లేవ్, 22 డివిజన్‌లో బ్యాంక్ కాలనీ, ద్వారకా నగర్ కాలనీ లలో చెత్త సేకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యావంతులు, విజ్ఞానులు కూడా రోడ్లపై కాలనీ వీధుల్లో ఇక్కడ పడితే అక్కడ చెడ్డ వేయడం తగదని, కార్పొరేషన్ లో ఇంటింటికి చెత్త సేకరణ ఆటోలో చెత్తను వేసి పరిసరాల పరిశుభ్రతతో పాటు అంటువ్యాధులు ప్రబలకుండా కార్పొరేషన్ ప్రజలు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. ప్రతీ ఇంటి నుంచి చెత్తను తడి పొడి చెత్తగా సేకరించి, ఎరువుగా మార్చాలని ఆదేశించారు. ప్రశాంత్ నగర్ కాలనీ లో స్వీపింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నరేష్, శానిటరీ జవాన్లు సురేష్, యాదగిరి, నవీన్, రాము, డ్రైవర్లు, స్వీపర్లు పాల్గొన్నారు.

**బిజెఎంసిలో ఎమర్జెన్సీ హెల్ప్ లైన్**

వర్షం కారణంగా బండ్లగూడ జాగీర్ నగర పాలకసంస్థ పరిధిలో అత్యవసర సహాయ, సౌకర్యాలు అందజేస్తున్నామని కమిషనర్ బి.శరత్ చంద్ర పేర్కొన్నారు. ఈ సహాయ చర్యలులుగా చెట్లు కూలినా ,స్తంబాలు పడినా, రోడ్స్ జాం అయినా మీ కాలనిలో నీరు నిల్చున్నా మరే ఇతర సమస్య ఉన్న 9030740042, 9121106519 ఫోన్ ద్వారా లేదా వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని కమిషనర్ తెలిపారు.






# గుంతలమయంగా రోడ్డు.. రాకపోకలకు తప్పని పాట్లు

## మరమ్మత్తులు చేయాలంటూ డిమాండ్



**ఇబ్రహీంపట్నం జులై, 20( జనం సాక్షి) :** రహదారులు బాగుంటేనే ప్రయాణం సాఫీగా సాగుతుంది. ఇందుకోసం గ్రామాల్లో రోడ్డు, రవాణా సౌకర్యం మెరుగుపర్చడానికి ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చుచేస్తోంది, కానీ లక్ష్యం నెరవేరడం లేదు. యాచారం, కందుకూరు కు వెళ్లే రోడ్డు మొత్తం గుంతలు పడి అధ్వానంగా మారింది. దీంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు.రోడ్డుపై బీటీ కోతకు గురై గుంతలుపడి కంకర తేలింది.మోకాళ్లలోతు గోతులు ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.గుంతలు పడ్డ రోడ్డు వల్ల వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నా సంబంధిత అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాత్రి సమయంలో రోడ్డు మార్గంగుండా వెళ్లాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళాల్సిన పరిస్థితి దాపురించిందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే రోడ్లకు మరమ్మతులు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతూన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ రుణమాఫీ డ్రామ

## ఏం సాధించారని సంబరాలు? రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టినందుకా ఈ సంబరాలు? మండల మాజీ వైస్ ఎంపిపి మల్లేశం

**దోమ జులై 20(జనం సాక్షి) :** ఏం సాధించారని రుణమాఫీ సంబరాలు చేసుకుంటున్నారని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మండల మాజీ వైస్ ఎంపిపి మల్లేశం శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రుణమాఫీ చేశామంటూ కాంగ్రెస్ సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. రభీ, ఖరీఫ్ లో చెల్లించాల్సిన రైతు భరోసా ఎగ్గొట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా.? రుణమాఫీలో కోత పెట్టి..రైతులను మోసం చేసినందుకా.? పంట నష్టపరిహారం ఇవ్వకుండా అన్నదాతలను గోస పెట్టినందుకు సంబరాలు చేసుకుంటున్నారా..? అని నిలదీశారు. గత ఎన్నికల్లో రూ.2 లక్షల లోపు రుణాలు తీసుకున్న రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ కొర్రీల మీద కొర్రీలు పెడుతూ.. కొంతమందికే రుణమాఫీ చేయడం దుర్మార్గమన్నారు.రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమితి (ఎస్ఎల్బిసి) లెక్కల ప్రకారం రాష్ట్రంలో రైతులు తీసుకున్న రుణాల మొత్తం రూ.64 వేల కోట్లకు పై మాటే అని అన్నారు. అందులో 10వ వంతు మాత్రమే చెల్లించి సంబరాలు చేసుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఖరీఫ్,రబీ సీజన్ లో రైతులకు చెల్లించాల్సిన రైతు భరోసా సొమ్ము ఎగ్గొట్టి..ఆ



డబ్బులో కొంత భాగాన్ని రుణమాఫీకి మళ్లించి.. రైతులకు మేలు చేసినట్లు ఫోజు కొడతారా..? అని ప్రశ్నించారు. ఎన్నికల హామీ మేరకు రైతులకు కొత్త రుణాలు మంజూరు చేయించి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ది పొందేందుకే రుణమాఫీ డ్రామాలు తెరపైకి తెచ్చారని ఆయన మండిపడ్డారు.

# మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా రాధికా గుప్తా



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జులై 20 (జనంసాక్షి) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా రాధికా గుప్తాను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 2021 బ్యాచ్ కు చెందిన ఐఏఎస్ అధికారి రాధిక గుప్తా 2023 డిసెంబర్ నుంచి హనుమకొండ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా పనిచేస్తున్నారు. మేడ్చల్ జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ గా రాధికా గుప్తాను ప్రభుత్వం నియమించింది. మేడ్చల్ జిల్లా స్థానిక సంస్థల కలెక్టర్ గా పనిచేసిన అభిషేక్ అగస్త్య గత నెలలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా బదిలీ పై వెళ్లిన విషయం విధితమే.

# సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

## ఎమ్మెల్యే మల్లారెడ్డి



**కీసర, జులై 20 (జనంసాక్షి) :** సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం లాంటిదని మాజీ మంత్రి, మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం కీసర మండలం గోధుమకుంట గ్రామ అనుబంధ కాలనీ సాహితి హరహర ఎంక్లేవ్ చెందిన పి.రవీందర్ రెడ్డికి, గ్రామ మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్ రెడ్డి సహకారంతో మంజూరైన రూ.33 వేలు, ఎస్.పూజ కు రూ.27,500 ల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. సీఎంఆర్ఎఫ్ ను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చీర లక్ష్మయ్య,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చెట్లతో సమతుల్య వాతావరణం

## సర్పంచుల అధ్యక్షులు కె రాజిరెడ్డి



**దోమ జులై 20 (జనంసాక్షి) :** చెట్ల పెంపకం తోనే సమతుల్య. వాతావరముంటుంది అని దోమ మండల సర్పంచుల సంగం అధ్యక్షులు కె రాజిరెడ్డి అన్నారు. శనివారం దోమ మండల కేంద్రం గ్రామపంచాయతీ అవరణలో హెూం సీడ్ ప్లాంటేషన్ లో బాగంగా జరిగిన మొక్కల పంపిణీ కార్యక్రమంలో ఆయన, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపిడిఓ మహేష్ బాబు, ఏంపిఓ సోమలింగం, మాజీ గ్రంథాలయ సభ్యులు బంగ్లా యాదయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి చెంద్ర శేఖర్, మహిళ సంఘాల నేతలు, అంగన్వాడీ టీచర్ల తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటి ముందు రెండు మొక్కల పెంపకానికి మహిళా మణులు కృషి చేయాల్సిన అవసరం ఉందని అందుకు సంఘాల బాధ్యులు కూడా చొరవ చూపాలని కోరారు. ప్రత్యేక అధికారి మొక్కల పంపిణీ వివరాలూ అడిగి తెలుసుకున్నారు.

## నేడు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించే

# మహా ధర్నా విజయవంతం చేయండి

## రాష్ట్ర నాయకులు ఆందోజు సత్యం చారి



**ఎల్బీనగర్ , జులై 20, (జనం సాక్షి:) :** సంఘాలు వేరే అయ్యిన సమస్య ఒక్కటే రండి – కదిలిరండి అంటూ విశ్వకర్మ మను మయలు సమస్యల సాధనకై ఐక్యంగా గళం విప్పాలని రాష్ట్ర స్థాయి శ్రేణులు ప్రతి ఒక్కరూ కదిలి రావాలని విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు, హస్తినాపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అందోజు సత్యం చారి పిలుపునిచ్చారు. శనివారం నాడు రాష్ట్ర కార్యాలయంలో సత్యం చారి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మను మయ సోదరులకు తెలియజేయడం ఏమనగా ఇప్పుడున్న పరిస్థితుల్లో ఎక్కువ బాధపడేది కమ్మర, వడ్రంగు లు మాత్రమే. మనకు పని లేక డబ్బులు లేక పరిస్థితి చూస్తుంటే చాలా బాధేస్తుందని ఏమి చెయని నిస్సహాయ స్థితిలో ఉన్నాంమని తెలిపారు. పోనీ ఈ ప్రభుత్వం ఏమైనా చేస్తుంది ,అని అనుకుంటే అది లేదు మన బాధలు ఎవ్వరు తీర్చాలి. మన ఆవేదన ఎవరు వినాలి అని ఎదురుచూస్తున్న వాళ్ళు ఎంతోమంది ఉన్నారని . అందుకనే మనమందరం కలిసి ఈ ప్రభుత్వానికి ప్రశ్నించే సత్తా ఉండాలని లక్ష్యంతో సోదరులారా విశ్వకర్మ మను మయ ల మహా ధర్నా కార్యక్రమానికి మీరందరూ విచ్చేసి మన బాధలు ఏమున్నాయో మనకి ఏమి కావాలో ఈ ప్రభుత్వం తరపు నుండి ప్రభుత్వాన్ని మెడలు ఎలా వంచాలి అనే విషయం ధర్నా చౌక్ నుండే ఈ ప్రభుత్వానికి సవాల్ విసురాలని అన్నారు . విశ్వబ్రాహ్మణుల తోటి పెట్టుకోకండి విశ్వబ్రాహ్మణులు తలుచుకుంటే ఏమి మిగలదు అనే నినాదం ఇవ్వాలని . మనకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని , చేసేదాకా పోరాటం ఆగదని హెచ్చరించారు ఆదివారం.ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో అందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు

# ఎంసిపల్లిలో అమ్మ మాట అంగన్వాడి బాట



**శామీర్ పేట్ (జనంసాక్షి) :** అమ్మ మాట –అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం రోజు మూడు చింతల పల్లి గ్రామంలో సెక్టర్ లెవల్ కార్యక్రమంలో చిన్నరులకు సామూహిక అక్షరాభ్యసం నిర్వహించారు.రెండున్నర సంవత్సరాలు నిండిన చిన్నారులందరిని అంగన్వాడి సెంటర్ లో చేర్పించాలని, విద్యతో పాటు, పౌష్టికాహారం అందిస్తారని దీనిని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట నర్సిహ్మ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ ఉదయ శ్రీ, సూపర్ వైజర్ శారద, వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్లు, చిన్నారుల తల్లి దండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ డే సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న మాజీ డిసిసి అధ్యక్షుడు కేఎం ప్రతాప్



**కుత్బుల్లాపూర్ జూలై 20 (జనం సాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని రంగారెడ్డి నగర్ డివిజన్ ని నందానగర్లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో నిర్వహించిన గ్రీన్ డే సెలబ్రేషన్స్ కు మాజీ డిసిసి అధ్యక్షుడు ప్రతాప్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించాలన్నారు. కాలుష్య నివారణ కోసం మొక్కలను నాటడం తప్పనిసరి చేసుకోవాలని సూచించారు. పచ్చని చెట్లే ప్రగతికి మెట్లు అనే నినాదాన్ని అందరూ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మినీ అరవింద్, అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కయుం, కరస్పాండెంట్ అశోక్, పద్మజ, కృష్ణవేణి, రమ్యశ్రీ, జ్యోతి, మౌనిక, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# టిజిడబ్ల్యుఆర్‌డి డిగ్రీ, పీజీ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులమహిళ డిగ్రీ మరియు పీజీ కళాశాల జగద్గిరిగుట్ట (షామీర్పేట్) కళాశాలలోప్రిన్సిపల్ డాక్టర్ ఇష్రత్ ఆధ్వర్యంలోస్పీకర్ శ్రీకాంత సువర్ణ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ డెవలప్మెంట్ ఓం ప్రకాష్ కళాశాలలోని విద్యార్థులకు విజయవంతమైనటువంటి భవిష్యత్తు కోసం నైపుణ్యాలతోవ్యూహాలను నేటి పోటీ ప్రపంచంల వ్యక్తిగత మరియు వృత్తికి కీలకమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని మోటివేషనల్ జక్తిస్ సొల్యూషన్ సంస్థ వారు విచ్చేసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పాల్గొన్నారు.

# పట్టుబడిన లిక్కర్ మందును ధ్వంసం చేసిన పోలీసులు



**శామీర్‌పేట్ (జనంసాక్షి) :** 2024 వరకు సంవత్సరంలో శని వారం రోజు వరకు శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నమోదుచేయబడిన 63 ఎక్సయిజ్ యాక్ట్ కేసులయిన బెల్టు షాపులు, ఇల్లీగల్ రవాణా లిక్కర్ సంబంధించిన 690 లీటర్ల మద్యమును శామీర్ పేట్ సి ఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో ఎక్సయిజ్ అడిషనల్ సూపరింటెండెంట్ మాధవయ్య పర్యవేక్షణలో ఎస్సైలు అనిత, హారిక, పోలీస్ సిబ్బందితో కలసి ధ్వంసం చేశారు.



## హరితహారంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలి

### కూనా శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ జూలై 20 (జనం సాక్షి) :** హరితహారం వలన కలిగే లాభాలను విద్యార్థులకు తెలియజేయాలని కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే కూనా శ్రీశైలం గౌడ్ అన్నారు. శనివారం ఎస్ పి ఆర్ గ్లోబల్ హై స్కూల్ లో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ప్రతి వ్యక్తి తన బాధ్యతగా ఒక మొక్కను నాటి దాని సంరక్షించాలని సూచించారు. ఈ సందర్భంగాఈస్కూల్ చైర్మన్, కాంగ్రెస్ నాయకుడు సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులకు మొక్కలు నాటడం వలన ఉపయోగాలను తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీశైలం గౌడ్ కు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రెజరీ ద్వారా ప్రతి నెల ఒకటో తారీకు జీతాలు చెల్లించాలి

### ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ టేనావతి

**చేవెళ్ల, జూలై 20 (జనంసాక్షి)** చేవెళ్ళ మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల నందు భోజన విరామ సమయంలో జీతాల కోసం ఉపాధ్యాయులు ప్లకార్డులతో నిరసన తెలియజేయడం జరిగింది. ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ టేనావతి మాట్లాడుతూ...20వ తారీకు వచ్చినప్పుడుకి ఇంతవరకు జీతాలు రాలేదని ప్రతి నెల ఈ విధంగానే జరుగుతుందని తెలిపారు. జీతాల ఆలస్యంగా ఇవ్వడం వలన బ్యాంకు ఈఎంఐలు, ఇంటి అద్దె చెల్లించలేక కుటుంబ ఆర్థిక పరిస్థితి భారంగా ఔతుందని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రభుత్వ వెంటనే స్పందించి 010 ట్రెజరీ ద్వారా ఒకటో తారీకు జీతాలు చెల్లించాలని వారు తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ...11 సంవత్సరాలు గడిచిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే ప్రమోషన్స్ బదిలీలు చేపట్టాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, డిమాండ్ చేశారు. అంతే కాకుండా 3 నెలల నుండి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నట్లు ప్రభుత్వం వెంటనే స్పందించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సునీత, వంశీధర్ రెడ్డి, లక్ష్మీప్రసాద్ గౌడ్ ,రుక్మిణి, శ్రీదేవి, మల్లీశ్వరి, ఆస్మా ఆమీర్, అనంత, యశోద, సుధీర్, ఆంజనేయులు శ్రీనివాస్, శివ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం

**రాజేంద్రనగర్,జూలై 20(జనం సాక్షి) :** మణికొండ జిల్లా పరిషత్ హైస్కూల్లో బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు వీడ్కోలు తో సన్మానించారు. ఈ కార్యక్రమానికి మణికొండ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి , కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు మల్లేష్ , బాలకిష్టయ్య , చంద్రశేఖర్ రెడ్డి మరో ముగ్గురు ఉపాధ్యాయులను అదేవిధంగా పాఠశాలకు బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపి వారికి సత్కరించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరంజన్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ వసంత్ చౌహాన్ , మణికొండ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు బీరప్ప , ఏర్పుల కుమార్, గంగాదర్ , శ్రవణ్ , రాజేష్, టీచర్లు, విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేసిన కౌన్సిలర్ శంకర్ నాయక్



**కొడంగల్ జూలై20 (జనంసాక్షి) :** కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలో పాత కొడంగల్ మూడవ వార్డ్ యందు నిరుపేద కుటుంబమైన యం.ఈశ్వరయ్య మరణించిన విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరమశించి అంత్యక్రియలకు మూడవ వార్డ్ స్థానిక కౌన్సిలర్ శంకర్ నాయక్ తన వంతు ఆర్థికసహాయం అందజేశారు.

## అనారోగ్యంతో తాజా మాజీ వార్డ్ మెంబర్ మృతి

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**పెద్దేముల్ జులై 20 (జనంసాక్షి) :** అనారోగ్యంతో తాజా మాజీ వార్డ్ మెంబర్ మృతి.మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత.గోపాల్ పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి.సీనియర్ నాయకులు బోయిని బిచ్చప్ప. బాల్ రెడ్డి.రమేష్.లక్ష్మణ్.లు అందజేశారు.వివరాల్లోకి వెళితే పెద్దేముల్ మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన బ్యాగరీ పెంటప్ప(60), గత రెండు మూడు రోజుల నుండి వాంతులు విరోచనాల బారిన పడడని కుటుంబ సభ్యులు తెలియజేశారు,విరోచనాలు అధికమవడంతో శుక్రవారం మధ్యాహ్నం మృతి చెందాడన్ని వారు తెలిపారు,పెంటప్ప మృతి చెందిన విషయం తెలుసుకున్న గోపాల్ పూర్ కాంగ్రెస్ పార్టీ, గ్రామ కమిటీ సభ్యులందరూ కలిసి మృతుడి కుటుంబానికి 5000 వేల ఆర్థిక సహాయం అందజేశారు.శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు బ్యాగరి పెంటప్ప గత ఎలక్షన్లు గోపాల్ పూర్ గ్రామపంచాయతీ నందు ఐదో వార్డ్ మెంబర్ గా గెలిచి గ్రామ అభివృద్ధికి, గ్రామ సేవలో పాలి భాగస్తులు అయ్యారని ఈ సందర్భంగా గుర్తు చేసుకోవచ్చారు.

## శ్రీ నేతాజీ విద్య భవన్ పాఠశాలలో ఇంటర్నేషనల్ చెస్ డే



**కొడంగల్ జూలై20(జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రం తాండూర్ రోడ్డులో శ్రీ నేతాజీ విద్య భవన్ స్కూల్లో ఇంటర్నేషనల్ చెస్ డే కార్యక్రమము ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వంశీ మాట్లాడుతూ ప్రపంచ చెస్ దినోత్సవాన్ని 20 జూలై 1924 న స్థాపించబడింది.అంతర్జాతీయ చదరంగ దినోత్సవంగా జరుపుకోవాలనే యునెస్కో సూచనలతో అప్పటి నుంచి చదరంగం ఆటను ప్రోత్సహించడానికి మరియు విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలు, జ్ఞాపకశక్తిని మెరుగుపరచడం వంటి ప్రయోజనాల కోసం చేస్ ఆటను ఎంతోమంది ప్రోత్సహిస్తారని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏక కాలంలో రెండులక్షల రుణమాఫీ చేయడం చరిత్రాత్మక నిర్ణయం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

**ఇబ్రహీంపట్నం, జూలై 19(జనంసాక్షి) :** ఏకకాలంలో రూ.2 లక్షల మేర రైతుల రుణాలను మాఫీ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. రుణమాఫీ విషయంలో రైతులకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవడాన్ని హర్షిస్తూ శనివారం రోజున ఆరుట్ల గ్రామ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఫోటోకు రైతులు, కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని, మాటిస్తే నిలబెట్టుకుంటుందని తెలిపారు. దేశ చరిత్రలో ఏక కాలంలో రెండు లక్షల ఋణమాఫీ చేయడం ఎప్పుడు జరగలేదని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వంతో అది సాధ్యమైందని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాషయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కావలి బుగ్గరాములు, దాసరమోని రమేష్, మార సురేష్ పాల్గొన్నారు.



### నేటి మహాధర్నాకు సంపూర్ణ మద్దతు తెలిపిన

## తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం

**మహేశ్వరం, జులై19, (జనం సాక్షి:)** విశ్వకర్మలు తమ సమస్యల సాధనకై ఆదివారం ఉదయం 10గంటలకు ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన మహాధర్నాకు తమ సంపూర్ణ మద్దతును తెలియజేస్తూ తమ ఇంటి వద్ద శనివారం ఏర్పాటు చేసిన సమావేశం లో అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాథం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మహా ధర్నాను విజయవంతం చేయాల్సిందిగా తమ సంఘాల ప్రతినిధులకు పిలుపునిచ్చారు..ఈ సందర్భంగా గౌరవాధ్యక్షులు తల్లోజు చిన్న ఆచారి, ఓరువాల వీరేష్, దాసోజు లక్ష్మణాచారి, ఎం వెంకటేష్, లోకనాథం కలసి జగన్నాథం మాట్లాడుతూ 2014 నుండి నేటి వరకు సుమారుగా 600 మంది విశ్వకర్మలు ఆత్మహత్యలపాలైనారుఅని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వాలు తీసుకునే నిర్ణయాల వల్ల విశ్వబ్రాహ్మణ కో-ఆపరేటివ్ సొసైటీస్ కి నిధులు కేటాయించకపోవడం వల్ల ఎన్నో ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు




విశ్వకర్మలు అంతేకాకుండా కార్పొరేట్ సంస్థల మాయాజాలంలో ఉక్కిరిబిక్కిరి అవుతూ విలవిలలాడుతున్నారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి మనందరం ఐకమత్యంతో ముందుకు రావలసిన అవసరం ఉన్నది ఈనాడు మనం చేసే ఈ చిన్న ప్రయత్నం రేపు మన పిల్లల భవిష్యత్ కు వెలుగు కిరణాలై ప్రసరింప చేస్తాయి కాబట్టి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విశ్వకర్మలు అందరూ పని సరిగా హాజరై మన ఐక్యతను చాటాలని కోరుతున్నామన్నారు. సంఘ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలి

### ఎంపీడీఓ గ్యామా



**కీసర, జులై 20 (జనంసాక్షి) :** మొక్కల సంరక్షణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని నెలాఖరులోగా పూర్తి చేయాలని కీసర ఎంపీడీఓ గ్యామా అన్నారు. శనివారం ఆయన కీసర మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించచారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. కీసర మండల పరిధిలోని అన్ని గ్రామాలలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా గుంతలు తీయడం, మొక్కలు నాటి లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేసి, వనమహోత్సవ కార్యక్రమంను విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షునిగా నామినేషన్ దాఖలు

### పోటీ చేస్తున్న సభావట్ రాజేందర్



**తలకొండపల్లి జూలై 20(జనంసాక్షి):** తలకొండపల్లి మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామ పరిధిలోని కర్కాస్ తాండకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు సభావట్ రాజేందర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి శనివారం ఆన్లైన్లో నామినేషన్ దాఖలు చేసినట్లు రాజేందర్ తెలిపారు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలలో గత 10సంవత్సరాలుగా క్రియాశీలంగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల కోసం సోనియాగాంధీ 6 గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందని,ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ సభలో రాహుల్ గాంధీ 2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పినట్లుగానే నేడు రుణ మాఫీ చేశారన్నారు.రైతు బాంధవుడు,రైతు సమస్యలు ఎరిగిన వాడు..రైతు కష్టాలను దగ్గరుండి చూసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులకు సంబందించిన పంట రుణాలను ఏకకాలంలో రూ. 2లక్షల రుణ మాఫీ చేసి రైతు బాంధవుడిగా మారిన నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. పార్టీకి వీర విధేయుడుగా ఉంటూ విద్యార్థి దశ నుండి యూనివర్సిటీ స్థాయిలో పార్టీ సూచించిన మేరకు ఎన్నో ఉద్యమాలు చేశానని తనను గుర్తించి యూత్ కాంగ్రెస్ నాయకులు సమిష్టితో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నుకోవాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## గురు పౌర్ణమికి ముస్తాబైన సాయి బాబా ఆలయాలు



మర్పల్లి జూలై 20 (జనంసాక్షి) నేడు గురు పౌర్ణమి సందర్భంగా మండల పరిధిలోని సిరిపురం, మర్పల్లి, కుడుగుంట, కొట్ మర్పల్లిలోని శ్రీ సాయి బాబా ఆలయాలు అందంగా ముస్తాబు చేస్తారు. ఉదయం 5 గంటలకు నుండి ద్వాజరు జనము, కాకడ హారతి, శ్రీవారికి హెూమము, మధ్యాహ్నం హారతి తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం, సాయంత్రం 6 గంటలకు ధూప హారతి, రాత్రి భజన కార్యక్రమాలు ఉంటాయి. మండల పరిధిలోని గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఉదయం పల్లవి సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సద్గురు షిరిడి సాయిబాబా ఆశీస్సులు పొందాలని తీర్థప్రసాదాలు తీసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్లు కోరారు.

## గోరింటాకుతో ఆరోగ్యం శ్రేయస్కరం



**దోమ జులై 20(జనం సాక్షి) :** ఆషాడ మాసంలో గోరింటాకు పెట్టుకొంటే ఆరోగ్యనికి శ్రేయస్కరంగా ఉంటుందని దోమ గ్రామ సీతమ్మ గ్రూప్ మహిళా సభ్యులు అన్నారు. దోమ మండల కేంద్రంలో హనుమాన్ ఆలయంలో ఆషాడ మాసము సందర్భంగా మహిళలు గోరింటాకు కార్యక్రమాన్ని నిర్వహించారు. శరీర ఉష్ణోగ్రతను సమతుల్యంలో ఉంచడానికి గోరింటాకు ఎంతో దోహద పడుతుందని అన్నారు. గోరింటాకు లో ఉన్న మెండు ఔషధ గుణాలు రోగ నిరోధక శక్తిని పెంచి వర్షాకాలంలో చర్మవ్యాధులు రాకుండా దివ్య ఔషధంగా పనిచేస్తోందన్నారు. అనంతరం మహిళలందరు పసుపు కుంకుమలతో జీవించాలని ఆషాడ మాసం మొక్క గోరింటాకు ప్రత్యేకత అని తెలిపారు.

## తెలంగాణ ఉద్యమంలో ప్రైవేట్ పాఠశాల యాజమాన్యం పాత్ర ఎంతో కీలకం

### శివరాత్రి యాదగిరి



**కుత్బుల్లాపూర్ జూలై 20 (జనం సాక్షి) :** తెలంగాణ ఉద్యమంలో ప్రైవేట్ పాఠశాలల పాత్ర ఎంతో కీలకమని ట్రస్మా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు శివరాత్రి యాదగిరి అన్నారు. శనివారం నగరంలోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో జేఏసీ చైర్మన్, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం ను మర్యాద పూర్వకంగా కలిసి ప్రైవేట్ పాఠశాలలు,ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొని ప్రస్తుతం సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని శివరాత్రి యాదగిరి తోపాటు పలువురు ఉద్యమకారులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లను తెలంగాణ ఉద్యమకారులుగా గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్, టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల సమస్యలతో పాటు ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తానని సాధ్యమైనంత వరకు ఉద్యమకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అసోసియేటివ్ అధ్యక్షులు పల్లె వినయ్ కుమార్,ట్రస్మా రాష్ట్ర నిర్వాహక కార్యదర్శి బాలరాజు,మేడ్చల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ కోశాధికారి పరుశురాం గౌడ్,బాచుపల్లి మండల్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, దుండిగల్ గండి మైసమ్మ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ కోశాధికారి అంబదాస్ ఉద్యమకారులు ఎండి.గౌసుద్దీన్, రవీందర్ గుప్తా ఉన్నారు.



## రైతు రుణమాఫీపై స్వప్న విజయ్ రెడ్డి హర్షం

**కీసర, జులై 20 (జనంసాక్షి) :** రైతు రుణమాఫీ చేయడం ద్వారా దేశంలో ఇంతవరకూ ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేని పని తెలంగాణ ప్రభుత్వం చేసిందని కీసర మండలం కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ వార్డు సభ్యురాలు రామిడి స్వప్న విజయ్ రెడ్డి అన్నారు. దివంగత సీఎం రాజశేఖరరెడ్డి ఉచిత కరెంట్, ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇళ్ల గురించి ఇప్పటికి చెప్పుకుంటు న్నామని తెలిపారు. రుణమాఫీ గురించి 20ఏళ్లు చెప్పుకోవాలన్నారు. రైతులు ఆత్మహత్య చేసుకోవద్దని చేప్పడానికే రూ. 2 లక్షల రుణమాఫీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని చెప్పిన, దానికంటే ముందే మాఫీ చేశారన్నారు. 7లక్షల కోట్ల అప్పులతో అధికారం చేపట్టిన కాంగ్రెస్, రెండు లక్షల రుణమాఫీనీ నెలల వ్యవధిలోనే అమలు చేయడం గొప్ప విషయమ న్నారు. రైతు రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీశ్‌రావు తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని స్వప్న విజయ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో సీసీ కెమెరాల ఏర్పాటు

### మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి

**శంకర్పల్లి జూలై 20(జనంసాక్షి) :** పొద్దుటూరు ప్రభుత్వ పాఠశాలలో ఏ సమస్య ఉన్న,అడిగిన వెంటనే సమకూర్చుతూ ప్రభుత్వ పాఠశాలకు ఎంతో తోడ్పాటు అందిస్తున్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ పదవ తరగతిలో పాస్ అయిన విద్యార్థికి పదివేల రూపాయలు చొప్పున ప్రతి ఏట నగదు బహుకరిస్తూ, విద్యార్థులకు అండగా నిలుస్తున్నారు. పొద్దుటూరు ప్రభుత్వ పాఠశాలకు నూతనంగా ఎన్నికైన చైర్మన్ ఏనుగు లక్ష్మి కృషితో,పొద్దుటూరు మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి సహాయంతో, హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ ప్రవళిక వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవాలని ఆకాంక్షిస్తూ ఆయన చేస్తున్న సేవలను ఏమాత్రం వృధా చేయకుండా ఈ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థిని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అవరోధించాలని అన్నారు. అనంతరం శంకర్పల్లి ఇంచార్జ్ ఎంఈఓ మాట్లాడుతూ.. ఎల్లవేళలా పాఠశాలకు అండగా నిలుస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న పొద్దుటూరు మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకటరెడ్డికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంఈఓ అక్బరుద్దీన్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు,స్కూల్ చైర్మన్ ఏనుగు లక్ష్మి,నాని బుచ్చయ్య,మల్లేశ, బూర్దుల మల్లేశ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సీసీ కెమెరాలు ప్రారంభిస్తున్న మాజీ వైస్ ఎంపీపీ బొల్లారం ప్రవళిక వెంకట్ రెడ్డి

## సాయి కుమార్ ను ఘనంగా సన్మానించిన మొయినాబాద్ మండల ఫిషర్ ఫెడరేషన్ సభ్యులు



**మొయినాబాద్,20(జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఫిషర్ ఫెడరేషన్ మత్స్యకార్మికులు విద్యాబుద్ధులతో ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర ఫిషర్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫిషర్ ఫెడరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నగరంలో నిర్వహించిన కార్యక్రమానికి మొయినాబాద్ మండల ఫిషర్ ఫెడరేషన్ సభ్యులు పెద్ద ఎత్తున తరలివెళ్లి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మణ్ మెట్టు సాయికుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన ఫిషర్ ఫెడరేషన్ సభ్యులందరిని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అభివృద్ధిలో పాలుపంచుకోని సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మత్స్యకారుల విభాగం చైర్మన్ బాకారం మహేందరముదిరాజ్, రాష్ట్ర మత్స్యకారుల వైస్ చైర్మన్ గడ్డం యాదగిరి గంగపుత్ర, మొయినాబాద్ మండల మత్స్యకారుల వైస్ చైర్మన్ తెలుగు వెంకటయ్య ముదిరాజ్, వెలుగుల యాదగిరి, గంగపుత్రులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విష్ణు, శివాలయంలో ఘనంగా అన్నదానం



**శామీర్ పేట్ (జనంసాక్షి ):** శామీర్ పేట్ ( జనం సాక్షి ) :లి ఉద్దమర్రి శ్రీ విష్ణు, శివాలయం వద్ద ఘనంగా అన్న దానంనిర్వహించారు. మూడు చింతల పల్లి మండలం ఉద్దమర్రి పరిధిలోని అతి పురాతనమైన అక్కన్న, మాదన్నల నాటి శ్రీ విష్ణు, శివాలయంలో శనివారం స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉద్దెమర్రి గ్రామానికి చెందిన మహంకాళి శ్రీధర్ చారి పుట్టిన రోజు సందర్బంగా వారి కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేపట్టారు. వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

# నిబంధనల ప్రకారం పార్కింగ్ రుసుము వసూలు చేయాలి

**రాజేంద్రనగర్, జూలై 20(జనంసాక్షి) :** హైదరాబాద్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్, తెలంగాణ రాష్ట్ర స్థాపనలోని అర్బన్ ప్రాంతాలకు పార్కింగ్ విధానం ఉత్తర్వులు జారీ ప్రకారం పార్కింగ్ యాజమాన్యం నిబంధనల ప్రకారం నడుచుకోవాలని రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి కమిషనర్ కె. రవికుమార్ పేర్కొన్నారు. శనివారం జిహెచ్ఎంసి కార్యాలయంలో సర్కిల్ పరిధిలోని ఈశ్వర్, స్వప్న థియేటర్లు, ఏషియన్, మంత్ర మాల్, సినీ పోలీస్, మల్టీప్లెక్స్, షాపింగ్ మాల్స్ నిర్వాహకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవో నెంబర్ 187,168 ల ప్రకారం బిల్డింగ్ రూల్స్‌లో పేర్కొన్న విధంగా తగిన సంఖ్యలో ఆఫ్ స్ట్రీట్ పార్కింగ్ స్థలాలను కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ , మాల్స్ ,మల్టీప్లెక్స్‌ల యజమానులు ఉత్పత్తి చేసే డిమాండ్‌కు అనుగుణంగా అందించాలి. వారి ఉద్యోగులు సందర్శకులు. కొన్ని సందర్భాల్లో ముఖ్యంగా మాల్స్, మల్టీప్లెక్స్‌లలో పార్కింగ్ వ్యవధి, సందర్శన ప్రయోజనం మొదలైన వాటితో సంబంధం



లేకుండా భారీ పార్కింగ్ రుసుము వసూలు చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందనీ, పార్కింగ్ వ్యవధి మొదటి 30 నిమిషాల వరకు పార్కింగ్ ఫీజు వసూలు చేయాలని, ఉచితం అంటే, ఏ వ్యక్తి నుండి పార్కింగ్ రుసుము వసూలు చేయబడదు. 30 నిమిషాల పైన, 1 గంట వరకు వాహనాన్ని పార్క్ చేసిన వ్యక్తి సంబంధిత మాల్,మల్టిప్లెక్స్‌లో షాపింగ్ చేసినట్లు రుజువుగా ఎంత మొత్తానికి అయినా బిల్లు ఇస్తే ఉచితమని,ఇతర వ్యక్తుల విషయంలో అనగా, మాల్ నుండి కొనుగోలు బిల్లులు లేని వారు పేర్కొన్న వ్యవధికి సూచించిన పార్కింగ్ రుసుము వసూలు చేయాలని, అలా కాకుండా ఇష్టానుసారంగా షాపింగ్ చేసిన వారికి కూడా బిల్లులు వేస్తూ అధిక పార్కింగ్ రుసుము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాజేంద్రనగర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి.కిరణ్ కుమార్, థియేటర్లు ,షాపింగ్ మాల్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# లష్కర్ బోనాలకు రండి

## డిప్యూటీ మేయర్ దంపతులకు ఆహ్వానం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** సికింద్రాబాద్‌లో జరిగే శ్రీ ఉజ్జయిని మహంకాళీ బోనాల జాతరకు రావాలని జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి దంపతులకు ఆహ్వానం అందించారు. అనంతరం మహంకాళి ఆలయ అర్చకులు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా వేదపండితులు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

# మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ సత్యనారాయణకు ఘన సన్మానం





**ఇబ్రహీంపట్నం, జులై 20 (జనంసాక్షి) :** ఇబ్రహీంపట్నం నియోజికవర్గ కేంద్రం లోని వైష్ణవి ఫంక్షన్ హాల్ లో మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటి సారిగా ఇబ్రహీంపట్నం కేంద్రానికి వచ్చినందున %ణతీ%,కవ్వంపల్లి సత్యనారాయణ ఘనంగా సన్మానించడం జరిగింది..అదేవిధంగా ఇబ్రహీంపట్నం అంకిత హాస్పటల్ అధినేత డాక్టర్ కవ్వంపల్లి అనురాధ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, ఆదిభట్ల మున్సిపల్ చైర్మన్ నిరంజన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఫోటో ఎగ్జిబిషన్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ

## తలకొండపల్లి ఫోటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో ఎక్స్ పో వాల్ పోస్టర్ విడుదల



**తలకొండపల్లి జూలై 20(జనంసాక్షి):** తలకొండపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఆదివారం తలకొండపల్లి ఫోటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో ఫోటో ఎగ్జిబిషన్ వాల్ పోస్టర్ విడుదల చేశారు.ఈ నెల 26 27 28,న హైదరాబాద్ ఎల్బీనగర్ లో ఫోటో ఎక్స్ పో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ యూనియన్ అధ్యక్షులు నరసింహ మాట్లాడుతూ ఫోటో ఎగ్జిబిషన్ మండలంలోని ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ పాల్గొని ఫోటో ఎగ్జిబిషన్ ను విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్ మండల అధ్యక్షుడు నరసింహ్మ,ప్రధాన కార్యదర్శి మహేష్,కోశాధికారులు రమేష్,విజయ్,గౌరవ అధ్యక్షులు సుధీర్ రెడ్డి,రావుఫ్, రంగా, ఆంజనేయులు, మహేష్, కిరణ్, వేణు, శీను తదితరులు పాల్గొన్నారు.



# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**ఇబ్రహీంపట్నం, జూలై 20 (జనంసాక్షి) :** యాచారం మండలంలోని చింతపట్ల గ్రామం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో బదిలీపై వెళ్లిన నలుగురు ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభదేవి ఆధ్వర్యం లో జరిగిన వీడ్కోలు సన్మాన కార్యక్రమం లో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శోభాదేవి మాట్లాడుతు బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు, పాఠశాలకు చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. గత 12 సంవత్సరాల నుండి చింతపట్ల పాఠశాలలో పనిచేస్తూ విద్యార్థులు వివిధ రంగాల్లో అభివృద్ధి చెందడానికి తెలుగు ఉపాధ్యాయురాలు సుజాత, వ్యాయామ ఉపాధ్యాయుడు మహ్మద్ సాబేర్ కృషి చేసారని తెలిపారు. అలాగే గత మూడు సంవత్సరాలుగా పాఠశాలలో విధులు నిర్వహించిన సోషల్ టీచర్ స్వప్న ని, హింది టీచర్ జాబీన్ ని వారి సేవలకు అభినందనలు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు వ్యాయామ ఉపాధ్యాయుడు, మన ఊరు మన బడి స్థాపకులు మహ్మద్ సాబేర్ సార్ పాఠశాలకు,గ్రామానికి మరియు విద్యార్థుల అభివృద్ధి లో ఎనలేని సేవలు అందించారని వారి సేవలు వర్ణనాతీతం అని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు ఇబ్రాహీం,చంద్రయ్య, జగన్, బిక్షపతి,ఉపాధ్యాయులు ,గ్రామస్తులు, పూర్వ విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# సాయి బాబ ఆలయానికి రోడ్డు ఏర్పాటు చేయాలి



**శామీర్‌పేట (జనంసాక్షి) :** దేవా లయంకు అపార్ట్మెంట్ ప్రజలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు ఎంపీడీవో కార్యలయంలో వినతిపత్రం అందజేశారు. శనివారం శామీర్ పేట గ్రామానికి చెందిన గ్రామస్తులు పలువురు ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ భరత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. రాజీవ్ రహదారి నుంచి సాయిబాబా ఆలయానికి వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారిందని తెలిపారు. ఏళ్ల తరబడి ఆలయానికి వెళ్లే భక్తులు, అపార్ట్మెంట్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అపార్ట్మెంట్ ప్రజలకు గోదావరి జలాలను అందించి నీటి ఎద్దడిని నివారించాలని తెలిపారు. అధికారులు స్పందించి సిసి రోడ్డు, నీటి సౌకర్యం ఏర్పాటు చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు డిజి వెంకటేష్ గౌడ్, మల్లేష్, సాయి, సుధాకర్ రెడ్డి, అక్షయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# చైర్మెన్ శివ సేనరెడ్డిని సన్మానించిన వక్కలంక స్వరూప రాజ్



**మహేశ్వరం, జూలై 20 (జనం సాక్షి) :** తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మెన్ శివ సేన రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరిస్తున్న యువజన నాయకుడు వక్కలంక స్వరూప రాజ్, శ్రీపాల్ తదితరులు

# నార్సింగిలో అందుబాటులో అన్ని సహాయక చర్యలు చేపడుతున్నాం

## కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి



**రాజేంద్రనగర్, జూలై 20 (జనంసాక్షి) :** వర్షాకాలం నేపథ్యంలో మున్సిపాలిటీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్పా వర్షంలో బయటికి వెళ్ళొద్దని మున్సిపాలిటీ ప్రజలకు మాన్సూన్ ఎమర్జెన్సీ టీంలతో అన్ని సహాయ చర్యలు చేపడుతున్నామని కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏకదాటిగా కురుస్తున్న వర్షంలో ఎక్కడ పడితే అక్కడ రోడ్లపై చెత్త వేయకుండా చెత్తను డోర్ టు డోర్ వచ్చే స్వచ్ఛ ఆటోలో అందించాలని ,మీ కాలనీలలో ఎలాంటి సమస్య ఉన్న మీ ఏరియాలలో ఎలాంటి డ్రైనేజ్ సమస్య, లేక వివిధ సమస్యలపై ఏరియా వైస్ గా వార్డు జవాన్లు, వారి ఫోన్ నెంబర్లు గా జనార్దన్ రెడ్డి-నార్సింగి వార్డులు 8.9.17 -9603458256, శ్రీధర్-నార్సింగి వార్డులు 6.7.16-919849808351, వంశీ మంచిరేవుల వార్డులు 10.15.18. -918179035438, మహిపాల్-కోకాపేట్ వార్డులు, 3.4.5.14. 919705414716,అహ్మద్ -గండిపేట్ వార్డ్ 11.13, 919966126092,రవి ఖానాపూర్ వార్డ్ 12, 9666401090,రంజాన్ పాషా వట్టినాలపల్లి వార్డ్ 1-919912370889, శ్రీనివాస్ గౌలిదొడ్డి వార్డు 2-919912081989, ఎక్కడైనా డ్రైనేజ్ సమస్యలపై జవాన్ ,రాహుల్-8333955237 లకు తెలుపాలని కమిషనర్ వెల్లడించారు.